www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025
5

ఎంసి డైరెక్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పి.గన్నవరం

పి.గన్నవరానికి చెందిన నగరం ఎఎంసి డైరెక్టర్ బండారు శ్రీను తండ్రి ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. నగరం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను ఇంటికి వెళ్లి వారి తండ్రి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.5వేలు సాయం అందించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గుడాల వెంకటరమణ, డైరెక్టర్లు నూకల విశ్వేశ్వరరావు, పెంట ఏసమ్మ, లూటుకుర్తి సత్యనారాయణ, లంకె చిరంజీవి, నిమ్మకాయల శేషు, టిడిపి నాయకులు సంసాని పెద్దిరాజు, ఎం.వెంకటేష్, అనుసూరి రమేష్ పాల్గొన్నారు.

రూ.5 వేలు అందించిన ఎఎంసి ఛైర్మన్ లక్ష్మి

రోగులకు మెరుగైన చికిత్స అందించాలి

- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

అనారోగ్యాల బారిన పడిన రోగులకు మెరుగైన చికిత్స అందించాలి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వైద్యులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఇడబ్ల్యూఎస్ కాలనీ నందు అర్బన్ ప్రయిమరీ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అయిన వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్మికులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నది ఆరా తీసి హెల్త్ రికార్డులను పరిశీలించి వైద్య సేవలు అందిస్తున్న సరళిని గుర్తించారు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించే ముఖ్యమైన విభాగం అర్బన్ ప్రైమరీ హెల్త్ కేంద్రం ద్వారా, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిం చేందుకు చర్యలు తీసు కోవాలని జ్వరాలు, జలుబు సీజనల్ వ్యాధులు సాధార ణ వ్యాధులకు మెరుగైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. చిన్నారులకు ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు, గర్భిణులకు ప్రసూతి వైద్య సేవలు నిర్దిష్ట కాలవ్యవ ధులలో నిర్వ హిస్తూ ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచాలన్నారు. ఔషధాల సరఫరా రికార్డు లను పరిశీలించి స్టాక్ ఇండెంట్ల వివరాలను డ్రగ్ స్టోర్స్‌లో రికార్డులు, ఆన్లైన్ విధానంలో పరిశీలించారు. ఉచితంగా అవసరమైన ప్రాథమిక మందులను పంపిణీ చేస్తూ రోగాలు కట్టడికి చిత్తశు ద్ధితో పనిచేయాలన్నారు. అత్యవసర మందుల నిల్వలను ఆయన పరిశీలించారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తరచుగా చేపట్టి మలేరియా, డెంగీ, తలసేమియా వంటి వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైతే జిల్లా స్థాయి పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేసి ఫాలో అప్ చేయాల న్నారు. ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థకు బేస్ లెవెల్ ఆధారం కావడంతో పాటు, అనేక ఆరోగ్య కార్యక్రమాల అమలుకు కేంద్ర బిందువుగా పనిచేయాలన్నారు. అనంతరం ప్రాంగణంలో నూతనంగా నిర్వహిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని పురపాలక సంఘ డివిజనల్ ఇంజినీర్ సత్యనారాయణను ఆదేశించారు. కార్యక్ర మంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం.ఎం.మణిదీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, తహశీల్దార్ అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

నాణ్యతా ప్రమాణాలతో ఆహారాన్ని అందించాలి

ముమ్మిడివరం: అన్నక్యాంటీన్‌లో నాణ్యతా ప్రమాణాలు గల ఆహారాన్ని సమయపాలన పాటిస్తూ అందించాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బల్లగేటు సెంటర్ లోని అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అల్పాహారం కోసం క్యాంటీన్ కు వచ్చిన వారితో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పేద,ధనిక తేడా లేకుండా భోజనం అందించడానికి ప్రభుత్వం అన్నక్యాంటీన్ లను ఏర్పాటు చేసిందన్నారు. భోజన చేసిన వారు సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంలో ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన తాగునీరు, చేతులు కడుక్కునే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. అన్న క్యాంటీన్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. క్యాంటీన్ లో అవస రమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యే కంగా అధికారులకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అల్పాహారమైనా, భోజనమైన కేవలం రూ.5కే అందిస్తుందన్నారు. అన్న క్యాంటీన్లలో మాత్రం ఉదయం అల్పాహారమైన. మధ్యాహ్నం, రాత్రికి భోజనమైన రూ.5 కే ఇస్తున్నారన్నారు. నాణ్య మైన ఆహారం ఇంత తక్కువకు ఎక్కడ దొరకదన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి చదువు కొనే విద్యార్థులకూ రూ.15 కే మూడు పూటలా కడుపు నింపు తోందన్నారు. ఆహార నాణ్యత పై అధిక శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారనీ. పరిశుభ్రత, నాణ్యతపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారన్నారు. భోజనం ప్లేట్లలో అరిటాకులు వేసి వడ్డించేలా చర్యలు తీసుకో వాలని నగర పంచాయతీ కమిషనర్ రవివర్మకు సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ టి సుభాష్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస రావు రెవెన్యూ సిబ్బంది, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్‌కు కేంద్రం తూట్లు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి
- నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

మధ్యాహ్న భోజన పథకం లక్ష్యానికి కేంద్రం తూట్లు పొడుస్తోందని మిడ్డే మీల్ పథక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి విమర్శించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మధ్యాహ్న భోజన పథక కార్మికుల విస్తృత సమావేశం శుక్రవారం అమలాపురం యుటిఎఫ్ హోమ్‌లో జిల్లా కన్వీనర్ సిహెచ్. లోవలక్ష్మి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మధ్యాహ్న భోజన పథక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ఉద్దేశించి రమాదేవి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం మంచి లక్ష్యంతో ప్రారంభమైందన్నారు. బడికి వచ్చే పిల్లలు సంఖ్యను పెంచడం డ్రాప్ ఔట్స్ తగ్గించడం కోసం రక్తహీనత నుండి పిల్లలను కాపాడటం కోసం మంచి లక్ష్యాలతో ఏర్పడిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ లక్ష్యాలకు తూట్లు పొడుస్తూ బడ్జెట్‌ని ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ వస్తున్నాయన్నారు. బడ్జెట్ పెంచాలని వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.10 వేల వేతనం ఇవ్వాలని

సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

సమావేశానికి హాజరైన కార్మికులు

పెరుగుతున్న ధరలకు ఒక్కొక్క విద్యార్థికి రూ.20 ఇవ్వాలని గ్యాస్ ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట చేసేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాళ్లకి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని చనిపోయిన కార్మిక కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి మాట్లాడుతూ ఈ జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్‌కి గతంలో పనిచేసిన సత్యవేణికి ఎటువంటి సంబంధం లేదని ఆమెను యూనియన్ నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో కార్మికులు మండలాలు విస్తరించాలని సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా కె.కృష్ణవేణి, అధ్యక్షురాలుగా ఎస్.బేబీ సరోజిని, ప్రధాన కార్యదర్శిగా టి.నాగ వరలక్ష్మి, కోశాధికారిగా ఎస్.వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షులుగా దుర్గ కరుణ, జాయింట్ సెక్రటరీగా లోవలక్ష్మి, చిట్టిబాబు, విజయలక్ష్మి మొత్తం 23 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికుల పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కొత్తపేట

శక్తి యాప్‌పై విద్యార్థినులకు శుక్రవారరం అవగాహనా సదస్సు నిర్వహించారు. మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులను ఏవిధంగా ఎదుర్కోవాలి తదితర అంశాలపై పలివెల జడ్‌పి హైస్కూల్ నందు నిర్వహించిన సమావేశంలో రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ మాట్లాడారు. విద్యార్థినులకు మహిళలపై జరిగే గహహింస, వరకట్న వేధింపులు, అత్యవసర సమయాల్లో శక్తి యాప్ యొక్క వినియోగం, అత్యవసర సమయాల్లో పోలీస్ సేవలు ఈ విధంగా వినియోగించుకోవాలి, 112 కాల్స్ యొక్క ప్రాధాన్యత, మహిళలపై , పిల్లల మీద జరిగే లైంగికవేధింపులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన, మహిళలపై జరిగే సైబర్ నేరాలు మొదలగు అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.సురేంద్ర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు

సదస్సులో మాట్లాడుతున్న రూరల్ సిఐ విద్యాసాగర్

ఆటో డ్రైవర్లకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డ్రైవర్లకు దంత పరీక్షలు చేసి, దంత సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగించారు. అనంతరం ఉచితంగా టూత్ పేస్టు, మౌత్ వాష్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సేవలను కొనియాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

తాడిపూడిలో గ్రామంలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కూటమి ఏడాది పాలన గురించి వివరించారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం, మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు పట్ల మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారని ఎంఎల్ఎ తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు

యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసే యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ దేవస్థాన అధికారులకు సూచించారు. వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు . వకుళమాత అన్నదాత భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, భవన నిర్మాణ పనులు, కోనేరు నిర్మాణ పనులు తదితర అభివృద్ధి కార్యక్ర మాలను పర్యవేక్షించారు. యాత్రికుల సౌకర్యం కోసం రహదారులు, పార్కింగ్ ప్రదేశం, మంచినీటి సదుపాయం, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, క్యూ లైన్లు ఏర్పాట్లు, టాయిలెట్లు ఏర్పాట్లు మెరుగుపర చాలని సూచించారు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, తహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఒ కెఎస్ఎస్.రామన్ తదితరు లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - మండపేట.

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట మండలం, జెడ్ మేడపాడు గ్రామంలో రూ.48 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని, రూ.28 లక్షలతో నిర్మించిన రైతుసేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, గ్రామ సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కర్రి తాతారావు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ఎపిఎస్‌పి కానిస్టేబుల్‌గా ప్రశాంత్ ఎంపిక

ప్రజాశక్తి - అయినవిల్లి

నేదు నూరు గ్రామానికి చెందిన పులిదిండి ప్రశాంత్ ఎపిఎస్‌పి కానిస్టేబుల్ గా శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో విజయం సాధించారు. పేద కుటుంబం నుండి ఉద్యోగం సాధించినందుకు ఆనందంగా ఉందని, దీనికి అన్ని విధాలా సహకారం అందించిన ఎస్‌పి మోకా సత్తిబాబుకు ప్రశాంత్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కోచింగ్ తీసుకోవడానికి ఆర్థిక పరమైన తోడ్పాటు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో మోకా సత్తిబాబు ఆధ్వర్యంలో కోచింగ్ ఇప్పించారన్నారు. ఉద్యోగం సాధించిన తన కుమారుని తండ్రి పులి దిండి నరసింహమూర్తి, పెద్దలు అభినందించి స్వీట్స్ పంచారు.

అర్హులకు పింఛన్ల అందించడమే ప్రభుత్వ లక్ష్యం

అమలాపురంలో పింఛన్ పంపిణీలో కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులు అన్నారు. శుక్రవారం పింఛన్ల పంపిణీలో వారు పాల్గొన్నారు.

అమలాపురం: స్థానిక పురపాల క సంఘ పరిధిలోని జను పల్లి లో 30వ వార్డు ఒకటవ సచివాలయం పరిధిలో పింఛన్ల పంపిణీలో భాగంగా అధికారులతో కలిసి నూతనంగా మంజూరు కాబడిన పింఛన్ల లబ్ధిదారులకు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సాయినాథ్ జైచంద్ర గాంధీ, వార్డ్ కౌన్సిలర్ ఎన్నాబత్తుల పద్మ, పురపాలక సంఘ డిఇ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.**మండపేట:** పట్టణంలోని 10, 11, 12, 18 వార్డులలో స్థానిక నాయకులతో కలసి రాష్ట్ర అంచనాల కమిటి ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఫించన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మల్లిపూడి గణేష్, వాదా ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండలంలోని తాడిపూడి గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కుసం పూడి రామకృష్ణంరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు . కూటమి పాలనలో అభివద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళుతున్నామని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. **ఆలమూరు:** మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన పలువురికి 192 కొత్త పెన్షన్లు మంజూరు కాగా శుక్రవారం వారందరికీ అందజేసినట్లు ఎంపిడిఒ ఎ.రాజు తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లకు 7 లక్షల 74వేలు రూపాయలు లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. **రామచంద్రపురం:** హసన్ బాద గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ చేశారు. ఇంటికి వెళ్లి పింఛన్లతో పాటు మొక్కలను అందజేశారు. సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి మాజీ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, నాయకులు గొల్లపల్లి సుబ్బారాయుడు, చోడిశెట్టి పాండు, జడ్‌పి ఉన్నత పాఠశాల వైస్ ఛైర్మన్ కర్రి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** అయినాపురం గ్రామంలో తహశీల్దార్ టి.సుభాష్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపు చేతులు మీదుగా 21 మందికి వితంతు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో బొంతు నాగరాజు, మట్ట సత్తిబాబు, కోరసిక రమేష్, సబ్బతి డేవిడ్ రాజ్, యనమదల సుబ్బారావు,సానబోయిన శ్రీను,అయ్యాల రమేష్ లతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** కూటమి పాలనలో అభివద్ధి, సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యమిస్తూ ముందుకు వెళతున్నామని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు శుక్రవారం మొగలికుదురు లో నగరం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ కలిసి కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను 128 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాశర్లపూడిలో ఆర్‌డిఒ కె.మాధవి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలో సర్పంచుల ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది

తాడిపూడిలో పింఛను అందిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

మండపేటలో పింఛను అందజేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మొగలి కుదురులో పింఛన్లు అందజేస్తున్న ఎంఎల్ఎ, ఎఎంసి ఛైర్మన్, కూటమిశ్రేణులు

పేరూరులో వితంతు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం మండలం పేరూరు గ్రామ పంచాయతీలో నూతనముగా మంజూరు చేసిన వితంతు మహిళలకు పేరూరు డిసిఎంఎస్ ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా బాధితులకు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మెట్ల రమణబాబు , అమలాపురం మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అధికారి వెంకట విజయలక్ష్మి, రైతు సహకార పరపతి సంఘం ఛైర్మన్ మట్ట మహాలక్ష్మి, మాజీ ఎంపిపి బొర్ర ఈశ్వరరావు, అమలాపురం మండల టిడిపి అధ్యక్షులు సాయిబాబా , రాష్ట్ర టిడిపి ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు పాలమూరి ధర్మ పాల్, ముఖ్య కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

పినపళ్లలో తల్లి పాల వారోత్సవాల ర్యాలీ

తల్లి పాల వారోత్సవాలు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆగస్టు 1 నుంచి వారం రోజులు పాటు తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ వారోత్సవాలు నిర్వహిస్తారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆలమూరు మండలంలోని పినపళ్ళ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి అవగాహనా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమతంతో సమానమైనవని అన్నారు. తల్లిపాలు జీవితకాలం పని చేసే టీకా అని చెప్పవచ్చని, పసికందు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు, జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతాయని అన్నారు. ఆరునెలల పాటు శిశువుకు రోజుకు 12 సార్లు తల్లి పాలు తాగించాలన్నారు. ఈ పాలలో విటమిన్ ఉ అధిక మోతాదులో ఉండడం వల్ల శిశువు కళ్ళ ప్రకాశవంతంగా ఉంటాయని అన్నారు. ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలిపారు. నీళ్లు, తేనె, గ్లూకోజ్ నీరు, జంతువుల పాలు, బయటిపాలు ఏమీ ఇవ్వరాదని తెలిపారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతపై స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆత్రేయపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం రావి చెట్టు సెంటర్లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు. గ్లోబల్ ఫౌండేషన్ అధ్వర్యంలో శ్రీకర్ల సౌజన్యముతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో మెదడు, వెన్నుపూస, పక్షవాతం పై అవగాహనా సమావేశం నిర్వహిస్తారన్నారు. దీంతో పాటు అన్నీ రకాల, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు, అన్ని సాధారణ అనారోగ్య, క్లిష్టమైన అనారోగ్య సమాస్యల, ఎముకలకు సంబంధించిన, మెదడు, స్పైయిన్ సంబంధిత సమస్యలకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పివి.చంద్రకాంత్ వర్మ, డాక్టర్ జి.రోహిత్ కుమార్, డాక్టర్ ఎన్‌జె.పథ్వీ కృష్ణ వైద్య సేవలు అందిస్తారని అన్నారు. మండలంలోని గ్రామాల ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

కార్టూన్ 'నిజం'



చేసిన సేవలతోనే గుర్తింపు

టీచర్స్ ఎంఎల్‌సి గోపి మూర్తి

ప్రజాశక్తి - ఆలమూరు

బాలలను బావి భారత పౌరులుగా తీర్చి దిద్ది, సమాజానికి అందించిన సేవలే ఉపాధ్యాయునిగా మంచి గుర్తింపునిస్తాయని ఉభయ ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి కొనియాడారు. మండల కేంద్రంలోని బొబ్బ జయశ్రీ జడ్‌పి బాలికోన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలు చప్పిడి శ్రీవాణి గ్రేస్ శ్యామల బాపూజీ దంపతులకు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి టీచర్ ఎంఎల్‌సి గోపిమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యుటిఎఫ్ సంఘంలో నాయకురాలుగా శ్యామల సేవా పాత్ర అమోఘం అన్నారు. విద్యా రంగంలో వివిధ సంస్కరణలు తీసుకొచ్చి ఉపాధ్యాయుల కాళ్లకు బంధాలు వేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని మనమందరం కలిసికట్టుగా కాపాడుకునేందుకు కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ మండల పరిధిలోనే వివిధ పాఠశాలలలో సుమారు 25 ఏళ్ల పాటు టీచర్ గా సేవలు అందించానన్నారు. తన విధి నిర్వహణలో సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంఎల్‌సి గోపిమూర్తి సమక్షంలో ఆమెను అధికారులు, సహచర ఉపాధ్యాయులు, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ నేతలు వైవివి. రమణ, అడపా శ్రీనివాసరావు, పివివి జిఎస్ఎన్.మూర్తి, ఎస్‌టియు మండల అధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, ఎంఇఒ అప్పాజీ, మాజీ ఎంఇఒ సాలెంరాజు, రిటైర్డ్ టీచర్స్ నాయకులు లక్ష్మణరావు, రాఘవులు, హెచ్‌ఎంలు కమల, రాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

టీచర్ శ్యామలా దంపతులను సన్మానిస్తున్న ఎంఎల్‌సి గోపిమూర్తి, తదితరులు

వ్యాధుల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

దోమల వలన వచ్చే డెంగీ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల నిర్మూలనపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు సూచించారు. సన్నవిల్లిలో శుక్రవారం ఉప్పలగుప్తం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల వలన కలిగే వ్యాధుల గురించి లార్వా నిర్మూలన గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్ వైజర్ జి.నరసింహమూర్తి, సబ్ యూనిట్ ఆఫీసర్ పిఎస్.రాజ్ కుమార్, హెచ్‌వి, గూటం కమల, డి. నాగేశ్వరరావు, రిజ్వానా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్నవిల్లిలో మలేరియా అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు బాలుర వసతి గహంలో పది విద్యార్థులుపలు సమస్యలు తో త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి విభాగం వైసిపి జిల్లా అధ్యక్షులు మిండగుదిటి శిరీష్, ఉమ్మడి గోదావరి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్‌ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి హాస్టల్ సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రక్షిత తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని తదితర సమ స్యలు విద్యార్థులు విన్నవించారు వీటిపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమం లో విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బల్ల కీర్తిరైన, మండల శాఖ అధ్యక్షులు ఉంద్రు వినోద్ కుమార్,చింతా వర్మలు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - సీతానగరం

వివాహిత అదృశ్యంపై సీతానగరం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. బొబ్బిలంక గ్రామానికి చెందిన వివాహిత శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ విషయంపై ఆమె భర్త సోడదాసి సీతారామరాజు బొబ్బిలంక గ్రామం, ప్రభాకర్ నగర్‌కు చెందిన సమతం దుర్గా ప్రసాద్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

మహిళను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ప్రాణాలను పోలీసులు కాపాడారు. ఈ ఘటన ధవళేశ్వరంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక మహిళ ఆత్మహత్య చేసుకునేందుకు ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్‌కి వచ్చింది. ఆమెను గమనించిన స్థానికులు వెంటనే 112కు సమాచారం ఇచ్చారు. వెంటనే ధవళేశ్వరం సిఐ స్పందించారు. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జివి.నరసయ్య, కానిస్టేబుల్ టి.సాంబశివరావులను ఘటనా స్థలానికి పంపారు. మహిళను గుర్తించి వారు ఆత్మహత్యా ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. మహిళను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. బంధువులకు సమాచారం అందించి వారితో పంపించారు. ఈ సందర్భంగా ధవళేశ్వరం పోలీసులను, కంట్రోల్ రూమ్ సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. .

ప్రమాద నివారణకు చర్యలు చేపట్టిన అగ్నిమాపక సిబ్బంది

ట్యాంకర్ బోల్తా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని బై పాస్ రోడ్డులో గురువారం రాత్రి నాప్తాల్ ట్యాంకర్ బోల్తా పడింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నగర పంచాయతి పరిధిలోని బైపాస్ రోడ్డు దొమ్మేటి వాటి పాలెం మలుపు వద్ద గురువారం అర్ధరాత్రి సమయంలో కొచ్చిన్ నుంచి కలకత్తా వెళుతున్న నాప్తాల్ లోడు తో వెళ్తున్న ట్యాంకర్ ప్రమాదానికి గురై రోడ్డు పక్కన ఉన్న లోయలో బోల్తా పడింది. సుమారు 15 వేల లీటర్ల లోడుతో ఉన్న ఈ ట్యాంకర్ లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు లిక్విడ్ ఉండటంతో అప్రమత్తమైన హైవే పెట్రోలింగ్ పోలీసులు స్థానిక పోలీసు స్టేషన్‌కు, అగ్నిమాపక కేంద్రం అధికారులకు సమాచారమిచ్చి హుటాహుటిన ప్రమాదం సంభవించకుండా సమీప ప్రాంతాల్లో సుమారు 100 మీటర్ల పరిధిలో గ్రామస్తులను అప్రమత్తం చేసి, వారి ఇళ్ల నుండి ఖాళీ చేయించి ప్రమాదం సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలంలో ఉండి పరిస్థితిని సమీక్షించారు.

ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కాజులూరు

గొల్లపాలెంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు కాలా సత్యనారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. తణుకువాడ గ్రామానికి చెందిన సత్యనారాయణ హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. గత నెల పింఛన్ తీసుకోకపోవడంతో గురువారం హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. ఉదయం పింఛన్ తీసుకుని తణుకువాడ నుండి గొల్లపాలెం బైకుపై మరో బైకుపై వస్తున్న యువకుడు సత్యనారాయణను బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. యువకుడు అతి వేగంగా కాకినాడ వైపు వెళ్లడంతో పూర్తి స్థాయిలో గుర్తించలేదని స్థానిక యువకులు తెలిపారు తీవ్రంగా గాయపడ్డ సత్యనారాయణను గొల్లపాలెం పోలీసులు స్థానిక యువకులు అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ మోహన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పారిపోయిన బాలుని అప్పగింత

ప్రజాశక్తి- తాళ్లరేవు

ఇంటి నుంచి పారిపోయిన బాలుని చాకచక్యంగా కొన్ని గంటల్లోనే పట్టుకుని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండలంలోని జార్జిపేటకు చెందిన మందపల్లి వీరమ్మ మనవడు శ్రీరామ్ నీలపల్లి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. శ్రీరామ్ కనిపించడం లేదని గురువారం ఆమె కోరంగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జిల్లా అంతా సమాచారం ఇచ్చి విచారణ చేపట్టారు. రాజమండ్రిలో బాలుని గుర్తించి తీసుకువచ్చి తల్లితండ్రులకు అప్పగించారు. ఫిర్యాదు ఇచ్చిన కొన్ని గంటల్లోనే తమ బిడ్డను తీసుకువచ్చిన పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా ప్రత్యేకాధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కమిషనర్ భావనతో కలిసి శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆటో మ్యూటేషన్, రెవెన్యూ వసూలు, రోజువారీ రిజిస్ట్రేషన్ సంఖ్య, రికార్డు రూము, రిజిస్ట్రేషన్ల పురోగతిపై ఆరా తీశారు. దస్త్రాలను పరిశీలించి, జిల్లా రిజిస్ట్రార్ జెఎన్‌యు.జయలక్ష్మిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కక్షిదారులతో మాట్లాడి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ ప్రక్రియపై సామాన్య ప్రజలుకు విస్తత అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రక్రియను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కరపత్రాలు, బ్రోచర్లు ముద్రించి రిజిస్టార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ఈతకోటలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ గజలక్ష్మి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు వివరించారు.

రావులపాలెం: తల్లి పాలు బిడ్డకు అమ్రతం వంటివని కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధి ఈతకోట అంబేద్కర్ నగర్ లో సూపర్ వైజర్ నాగసత్యవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు గర్భిణులు, బాలింతలకు ఎంతగానో దోహదపడతాయన్నారు. తల్లి పాలు బిడ్డకు పరిపూర్ణ ఆరోగ్యం తో పాటు అమృతంలా పనిచేస్తుందన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం మూలంగా వివిధ వ్యాధులను దూరం చేయవచ్చునన్నారు. గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. అలాగే ఆకుకూరలు, కూరగాయలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచనలిచ్చారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు గురించి, 6 నెలలు పాటు తప్పకుండా తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్‌ఎం లు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సమానమైనవని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఐ.మాణిక్యం, కె. రత్నకుమారి అన్నారు. తల్లిపాల వారోత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కపిలేశ్వరపురం మండలం టేకి, కపిలేశ్వరపురం, గ్రామాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎ.గజలక్ష్మి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు మాణిక్యం, రత్నకుమారి, పాల్గొని మాట్లాడారు. తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటుచేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇద్దాం అనే నినాదంతో ఈనెల 7 వరకు ఈ తల్లిపాలు వారోత్సవాలను ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాకుండా తల్లికి కూడా మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, రక్షణ లభిస్తుందన్నారు. ప్రతి తల్లి బిడ్డకు 6నెలలు పాటు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. గర్భిణి డెలివరీ అయిన 1 గంట లోపు ముర్రు పాలు పట్టాలని, ఈ ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తూ వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, ఆశాలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్

గురుకుల విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం గోడి గ్రామంలో ఉన్న అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా దళిత ఐక్యవేదిక, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి, సంఘం దళిత బహుజన మహిళా శక్తి, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని పారిశుధ్యాన్ని మెరుగుపరిచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. జిల్లా దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం గోడి గ్రామంలో ఉన్న రెండు గురుకుల పాఠశాలలను నాయకులు సందర్శించి విద్యార్థులను, అధ్యాపకులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేసి నాణ్యతను పరిశీలించారు దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డి.బి.లోక్ ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, డిబిఎంఎస్ కన్వీనర్ కొంకి రాజామణి మాట్లాడుతూ గురుకులాలలో చదువుతున్న పేద దళిత విద్యార్థుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. గోడి గురుకులాలలో కిటికీలకు దోమల మెస్ లేకపోవడంతో నిత్యం దోమల బెడద తో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. రెండు గురుకులాలకు రెగ్యులర్ ప్రిన్సిపల్స్ లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ఉందని బాలుర పాఠశాలలో 24 మంది ఉపాధ్యాయుల పోస్టులకు ఎనిమిది మాత్రమే రెగ్యులర్ ఉన్నారన్నారు. బాలికల పాఠశాలలో 24 మంది ఉపాధ్యాయ పోస్టులకు కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని మిగతా పోస్టులలో కాంట్రాక్టు పార్ట్ టైం ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. రెండు పాఠశాలలకు వార్డెన్, పీడీలు లేరని దీని వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఒక్కో పాఠశాలకు 120 బాత్రూమ్‌లు ఉన్నాయని వాటి నిర్వహణకు ముందు సంవత్సరం వరకు ఆరుగురు ఉంటే ప్రభుత్వం ఇద్దరిని తొలగించి కేవలం నలుగురు మాత్రమే ఉన్నారని అన్నారు. ఉన్నతాధికారులు నెలకి ఒక్కసారైనా గురుకులాలను వసతి గృహలను సందర్శించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ అది అమలు కావడం లేదని సంక్షేమ విద్యార్థుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి అల్లవరం మండలంలో ఉన్న రెండు గురుకులాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలను ఎంఎల్ఎ ఆనందరావు, కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ల దష్టికి తీసుకువెళ్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి..లోక్ ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, డిబిఎంఎస్ జాతీయ కన్వీనర్ కొంకి రాజమణి సాపే బాల రవి, జంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దళిత ఐక్యవేదిక సభ్యుల బృందం

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుందని అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ విమర్శించారు. శుక్రవారం ఆత్రేయపురం మాజీ జడ్‌పిటిసి సభ్యుడు చిలుకూరి రామకృష్ణంరాజు ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 21న పేరవరం గ్రామంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు . దీన్ని ఖండిస్తూ టిడిపి మండల నాయకులు కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు విలేకర్ల సమావేశం నిర్వహించి ప్రతిపక్షంపై ఆగ్రహం వ్యక్తం చేసి పలు విమర్శలు చేశారన్నారు. దీనిపై శ్రీధర్ మాట్లాడుతూ అధికార పార్టీపై ప్రతిపక్ష పార్టీకి విమర్శించే హక్కు ఉందని కానీ ప్రశ్నించే వారిని అక్రమ కేసులు బనాయించి వారిని జైలు పంపిస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఆయన అన్నారు. ముదునూరి వెంకటరాజు చెప్పే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కుండా అన్నపూర్ణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

బహిరంగ వేలం వాయిదా వేస్తున్న ప్రకటిస్తున్న కార్యదర్శి తదితరులు

అనుమతి లేకుండా కొబ్బరికాయలు తీసిన వ్యక్తిపై ఫిర్యాదు

బహిరంగ వేలం వాయిదా వేసిన పంచాయతీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

బహిరంగబలం గడువు ముగిసినప్పటికీపాటదారుడు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా సుమారు రూ.45 వేలు విలువైన కొబ్బరికాయలు తీసుకువెళ్లిపోయిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాయపాలెం గ్రామపంచాయతీ కొబ్బరి చెట్లు కు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. జూన్ 30న కొబ్బరి చెట్ల పాట కాల పరిమితి ముగిసిందని, పాటదారుడైన గంధం ఉమా శంకర్ జులై 9న కొబ్బరి కాయలను పంచాయతీ అనుమతి లేకుండా తీసుకు వెళ్లాడు. సుమారు నాలుగువేల కొబ్బరికాయలు బొండాలు వాటి విలువ ప్రస్తుతం రూ.45, 000 విలువ ఉంటుంది. అయితే కొబ్బరి చెట్లు వేలం పాట సమయంలో రూ.12,500 రికవరీ చెల్లించారని పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలకు తెలియజేశారు. దీనితో బహిరంగ వేలానికి వచ్చిన ప్రజలందరూ ఆగ్రహించి వేలం షరతులు ప్రకారం పాట దారుని పై సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలల అనంతరం కొబ్బరి చెట్లు పాటలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి గ్రామ ప్రజలందరూ ఫిర్యాదు చేశారు. దీనితో బహిరంగ వేలం వాయిదా వేశారు. పంచాయతి అనుమతి లేకుండా కొబ్బరి చెట్లు కాయలు తీసిన వ్యక్తిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని ప్రజలు, పంచాయతీ సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు.

గ్రీన్ మ్యాట్ అందజేత

ప్రజాశక్తి-కడియం

వికలాంగ పిల్లలకు ఆరోగ్యంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుకు భవిత కేంద్రాలు భరోసాగా నిలుస్తున్నాయని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణుచక్రవర్తి అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రం పిల్లలకు అవసరమైన 15 వేల రూపాయల విలువైన గ్రీన్ మ్యాట్‌ను ఆయన శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలోని పిల్లలకు ఏ అవసరం ఉన్నా తాను సహకరిస్తానని తెలిపారు. హెచ్‌ఎం టి.సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలకు రాలేని వికలాంగ పిల్లల కోసం ఉపాధ్యాయులు ప్రతి శనివారం వారి ఇంటి వద్దకే వెళ్లి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పిలు ఎస్.కృష్ణవేణి, ఎం.లోవకుమారి పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - నిడదవోలు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామ హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. కాటకోటేశ్వరం వాస్తవ్యులు రోటరీ క్లబ్ ట్రెజరర్ గుంటిపల్లి సత్యసాయి, లావణ్య దంపతుల పెళ్లిరోజు, వారి కుమార్తె షణ్ముఖి పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. వారి కుమారుడు గుంటిపల్లి దక్షర్ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు పౌష్టిక ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెక్రటరీ దారపురెడ్డి శ్రీరామప్రతాప్, ట్రెజరర్ గుంటిపల్లి సత్యసాయి, సీనియర్ రొటేరియన్స్ ఈరిశెట్టి రాజగోపాలస్వామి, ఎండి ఫయాజ్, శ్రీ సత్య సాయి నిత్యాన్నదాన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.ఈ ఫలితాల్లో మండలానికి చెందిన ముగ్గురు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. చల్లపల్లి పంచాయతీ చింతల చెరువు కు చెందిన జనిపల్లి శాంతిశ్రీ, గోపవరానికి చెందిన అంబటి భాగ్యలక్ష్మి,చల్లపల్లి పంచాయతీ ఊర పేటకు చెందిన జంగా గౌతం పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడానికి ఎస్‌పి మోకా సత్తిబాబు కారణమన్నారు. తమకు ఎస్ పి సత్తిబాబు వెన్నంటి ఉండి ప్రోత్సహించారని ఆయన సొంత ఖర్చులతో తమకు కోచింగ్ ఇప్పించి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేందుకు కషి చేశారని అన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన శాంతశ్రీ, భాగ్యలక్ష్మి, గౌతం లను ఎస్‌పి మోకా సత్తిబాబు బృంద సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సత్తిబాబు బృంద సభ్యులు గోసంగి బంగారాజు, గూటం సాయి, పరమట నాని, మాకే సిద్ధు, దాసరి సత్తిబాబు, స్వామి, శాంతి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు మండల అధ్యక్షునిగా శ్రీనివాస్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల ఎస్‌టియు సంఘానికి నూతన అధ్యక్షునిగా జొన్నాడ హైస్కూల్ నందు పనిచేయుచున్న సలాది శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చొప్పెల్ల ప్రాథమిక పాఠశాల నందు జరిగిన కార్యవర్గ సమావేశంలో ఇటీవల బదిలీపై వెళ్లిన అధ్యక్షులు ఎస్‌వి.వంశీకృష్ణ స్థానంలో సలాదిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వివిఎస్‌వి.దుర్గాప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు పి.శ్రావణి, జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ ఎమ్.రాజగోపాల్, ఆర్థిక కార్యదర్శి ఎమ్.దాస్ పాల్గొన్నారు.

పింఛన్ పంపిణిలో పాల్గొన్న భాస్కర జోగేష్

కూటమి ప్రభుత్వాన్ని బలపర్చాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

ప్రజా సంక్షేమ పథకాల కొనసాగింపునకు కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలని నియోజక వర్గం లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ అన్నారు. వెలువలపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ పింఛను భరోసా కార్యక్రమంలో భాగంగా ఎనిమిది కొత్త పెన్షన్లు మంజూరయ్యాయి. వీటిని ఆయన కూటమి నాయకులతో కలిపి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంతు మణి, చింతా వనుముల రావు, బడుగు వెంకటేష్, మేడిశెట్టి నాగబాబు చల్లబత్తుల శ్రీనివాస్, మేడిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

స్థానిక లింగంపర్తి రోడ్ సిఐటియు కార్యాలయంలో సీనియర్ భవన నిర్మాణ కార్మికులు పెమ్మాడ కొండబాబు సహచరులను, శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ మాట్లాడుతూ రేయనకా పగలనకా కష్టించి పని చేసే భవన నిర్మాణ కార్మికులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొండబాబు భవన నిర్మాణంలో మెలకువలను నేర్చుకోవడమే కాక కార్మికులకు నేర్పి వారిని వృద్ధి లోకి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

మూఢనమ్మకాలు, సెల్‌ఫోన్ వినియోగం తదితర అంశాలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కె.శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్ఐ రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్‌కు విద్యార్థులు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి పెట్టాలన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు LIC-HFL రాజమండ్రి శాఖ ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏవన్నందికి తెలియజేయునది ఏమనగా ఈదిగువ షెడ్యూలు ఆస్తిపై హౌసింగ్ లోన్ నిమిత్తం శ్రీ కవల సుదీర్‌గారు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసి యున్నారు. సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం పడాల నాగ సూర్య ప్రకాష్ గారి వద్దనుండి విక్రయ అగ్రిమెంట్ **ది.25-07-2025న** పొందియున్నారు. పడాల నాగ సూర్య ప్రకాష్ వారి యొక్క లింక్ దస్తావేజు 4375/1979 ది.15-07-1979 SRO రాజమండ్రి నెంబరు గల దస్తావేజు పోయినది అని సదరు దస్తావేజు గురించి రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లేంట్ ఇచ్చి NOT TRACED సర్టిఫికేట్ 28-07-2025 వ తేదిన పొందియున్నారు. కనుక ఈదిగువ ఆస్తిపై ఏవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలో లిఖిత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలెను.

షెడ్యూలు

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి సబ్‌రిజిస్టర్ వారి ఆఫీసులో చేరిన రాజమండ్రి నారాయణపురం డోర్‌నెం. 73-9-2/5B RS.No. 238/1,2, ప్లాట్‌నెం.49 పశ్చిమ వైపు గ ల 245 చదరపు గజముల స్థలం నకు హద్దులు
తూర్పు : యస్.అనురాధ గారి స్థలం 72 అడుగులు **దక్షిణం :** రోడ్డు 30.75 అడుగులు
పడమర : ప్లాట్ నెం.48 స్థలం 72 అడుగులు
ఉత్తరం : ప్లాట్ నెం. 50 స్థలం 30.75 అడుగులు

P.N.V.S.సురేంద్రరెడ్డి
అడ్వకేట్, ఇన్నీస్‌పేట్
రాజమండ్రి రాజమండ్రి
01-08-2025 సెల్.9848570002

CHANGE OF NAME

My Old Name is MUHAMMAD ABDUS SAMI, S/o. Puvvada Veerabhadra Rao. My changed name is **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao. Since today onwards. Iam calling as **PUVVADA VEERABHADRA RAO.**

MUHAMMAD ABDUS SAMI
D.No. 2-14, Peda Bhimpalli Village
Indukuru Gram Panchayathi
Devipatnam Mandal
A.S.R.District
Cell: 94941 55313

మార్క్‌లిస్టులు పోయినవి

తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలం పశివెదల గ్రామానికి చెందిన దున్నా వెంకటరావు S/o.ఇశ్రాయిల్ అను నేను పదవ తరగతి మార్కులిస్టులు **నెం.0269995** మరియు ఐటిఐ నెం. **WG04/FI/004/02** గల మార్కుల లిస్టులు కలవు మా ఇంటి దగ్గర నుండి జిరాక్స్ నిమిత్తం కొవ్వూరు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు ఫోన్ నెంబరుకు తెలియచేయగలరు.

దున్నా వెంకటరావు
S/o.ఇశ్రాయిల్ , డోర్ నెం.3-169,
SC కాలనీ, పశివేదల గ్రామం,
కొవ్వూరు మండలం,తూర్పుగోదావరి జిల్లా
సెల్.9014631275

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, శింగవరం గ్రామం, డో.నెం. 1-113, కాపురస్తురాలు, **యారసాని కుమారి భర్త: యారసాని రాము** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.S5318521** ది.25-07-2025వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం శింగవరం గ్రామం నుండి నిడదవోలు వచ్చుచుండగా దారి మార్గంలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

యారసాని కుమారి భర్త:యారసాని రాము
ఫోన్: 9030477244

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.A. No. 127/2023
O.S. No. 856/2023

Between:
Kada Gangaraju ***...Petitioner/ Plaintiff***
AND
Mangam Annavaram ***...Respondent/ Defendant***

Respondent:
Mangam Annavaram,
W/o. Maniyya, D.No. 2-5,
Raghavendra Nagar, Yendapalli,
U.Kothapalli Mandal.

యిందలి పై నెంబరు పిటిషన్ గ్రంధమున మహారాజశ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేయించియున్నప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 12-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
Advocates, Kakinada
Cell: 9848222565

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.A.No.67/2018

Between :
Smt Putta Sri Sarada Lalitha Prabha Sundari ...... Petitioner
And
R4: Smt Satti Lakshmi Teja
W/o Karri Sarada Krishna Kapil,
Kakinada, E.G. District. ..... Respondent

పై నంబరు గల అప్పీలులో పిటిషనరు అయినటువంటి శ్రీమతి పుట్టా శ్రీ శారద లలిత ప్రభా సుందరి అను వారు శ్రీమతి సత్తి లక్ష్మి తేజ అయినటు వంటి మిమ్ములను నాలుగవ ప్రతివాదిగా చూపించి పై కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు శ్రీ కోర్టు వారు ఎన్ని సమన్లు పంపినను అందుకొనక మీరు కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు సమన్లు పత్రికా ముఖంగా జారీ చేయమని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 11-08-2025 వ తేదీన ఉదయం 10.30 గం.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగాగానీ లేదా ప్లీడరు గారి ద్వారాగానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనిచో పైనంబరు గల అప్పీలును మీపరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 11-08-2025

M.PARAMESWARA RAO, Bcom, LL.B.,
Advocate, # 31-15-11, Katuri Vari Street
Machavaram Down, Vijayawada-520004
Cell : 9390606066.

మహాజన సభ నోటీసు

కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ మహాజనసభ ది. 03-09-2025 బుధవారం మధ్యాహ్నం 03:00 గంటలకు అంబాజీపేట మన కార్యాలయం డోర్ నెంబర్ 1-144/1 (ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనం పైన) నందు నిర్వహించుటకు నిర్ణయం జరిగినది. కావున మన కంపెనీ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్ మహాజన సభకు విచ్చేయవలసిందిగా కోరి ప్రార్థించుచున్నాము.

అంబాజీపేట,
01-08-2025.

చైర్మన్
శ్రీ గణపతి వీర రాఘవులు

కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, అంబాజీపేట
డోర్ నెంబర్ 1-144/1 అంబాజీపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. No. 856/2023

Between:
Kada Gangaraju ***...Plaintiff***
AND
Mangam Annavaram ***...Defendant***

Defendant:
Mangam Annavaram,
W/o. Maniyya, D.No. 2-5,
Raghavendra Nagar, Yendapalli,
U.Kothapalli Mandal.

యిందలి పై నెంబరు దావా గ్రంధమున మహారాజశ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించియున్నప్పటికిన్నీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **ది. 12-8-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మహారాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

N.S.R.N.CHOWDARY
P.MANGADEVI
Advocates, Kakinada
Cell: 9848222565

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 1047/2024

Between:
Md.జమీల్ అస్గర్ -వాది
మరియు
ది కమిషనరు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ, వగైరాలు -ప్రతివాద్లు

To:
D-5: వాడకట్టు వెంకటరావు, S/o. లేటు వెంకట నారాయణ, బిజినెస్, డో.నెం. 29-9-18, మందపాటి వారి వీధి, కాకినాడ.

పై నెంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Md.AHMED ALI
Md.NASIRUDDIN
Advocate, Kakinada
Cell: 9848403336

IN THE COURT OF THE IV ADDITIONAL CIVIL JUDGE(JUNIOR DIVISION) AT KAKINADA
OS.No.555/2025

Between:-
Penkey Sathibabu and another **...Plaintiffs**
And
Datla Butchi Venkata Satya Manikantha Varma and Others **...Defendants**

To.
1. Datla Butchi Venkata Satya Manikantha varma, S/o.Venkata Rama Krishnam Raju, Business, R/o.D.No.5-181,Komaragiripatnam Village, Allavaram Mandal, Dr.Br.Ambedkar Konasima Dist.

పై నెంబరు దావా మరియు I.A.423/2025 పిటీషన్‌లో 1వ ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు/నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు మీహాజరు నిమిత్తం **ది.07-08-2025** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల పై దావా/పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
జి.యస్.ప్రభాకరరావు,జి.వి.లక్ష్మి
అడ్వకేట్స్,డో.నెం.67-1-43/3,అశోక్‌నగర్, కాకినాడ, సెల్.9441712729

In the Court of the II Additional Junior Civil Judge at Kakinada
F.D.I.A. No. 1/2024 in
O.S. No. 933/2021

Between:
Chekka Apparao ***...Petitioner/ Plaintiff***
AND
Pothabathula Nagalakshmi ***...Respondent/ Defendant***

To:
Pothabathula Nagalakshmi, W/o. Chinna, R/o. Block No. G-2, Rajiv Gruhakalpa Apartment,Parlopeta, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-08-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.మోహన్‌కుమార్
అడ్వకేట్ అండ్ నోటరీ
డోర్ నెం.9-285, గోపికృష్ణ కాలనీ,
తూరంగి, కాకినాడ రూరల్
సెల్: 9989154470